పదవ తరగతి

భౌతిక శాస్త్రము

<u>పీరియడ్ పథకములు</u>

# అధ్యాయం - 03 : కాంతి పరావర్తనం

**<u>పీరియడ్ పథకము-08 :</u>** పుటాకార దర్పణంలో ప్రతిబింబం ఏర్పడే విధానం

వస్తు స్థానం - ప్రతిబింబ స్థానం&మిథ్యా,నిజ ప్రతిబింబాలు

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణము | బోధనాభ్యసన పరికరములు (charts having the diagrams / Use black board to draw them)) |
|---|---|---|
| **<u>ఉపయుక్తమయ్యే కిరణాలు :</u>** పుటాకార దర్పణం వల్ల ఏర్పడే వస్తువు యొక్క ప్రతిబింబాన్ని,దాని స్థానాన్ని అంచనా వేయుటకు ఉపయుక్తమయ్యే కిరణాలు. అవి:<br>**(i)** ప్రధానాక్షానికి సమాంతరంగా పతనం చెందిన కిరణాలు పరావర్తనం చెందిన తర్వాత దర్పణ నాభి గుండా ప్రయాణిస్తాయి. nagamurthy.weebly.com<br>**(ii)** దర్పణ నాభి గుండా ప్రయాణిస్తూ పతనం చెందిన కాంతి కిరణాలు పరావర్తనం చెందిన తర్వాత ప్రధానాక్షానికి సమాతరంగా ప్రయాణిస్తాయి.<br>**(iii)** వస్తువు యొక్క పైకొన నుండి దర్పణ వక్రతా కేంద్రం ద్వారా ప్రయాణిస్తూ పతనం చెందే కాంతి కిరణం, పరావర్తనం చెందాక తిరిగిఅదే మార్గంలో వెనుకకు మరలుతుంది<br>**(iv)** వీటితో పాటుగా, వస్తువు నుండి బయలుదేరి ధృవం వద్ద పతనమయ్యే కాంతి కిరణం కూడా కిరణ చిత్రాలు గీయుటకు ఉపయోగపడుతుంది. ఈ కిరణానికి ప్రధానాక్షమే లంబం అవుతుంది. | **<u>చర్చ:</u>** కిరణ చిత్రాలు గీయడానికి ఉపయోగపడే కిరణాల గురించి.<br>**<u>వివరణ:</u>** కిరణ చిత్రాలు ఏ విధంగా గీయాలో వివరించును. | (i)  <br>(ii)  <br>(iii)  <br>(iv)  |
| <u>పుటాకార దర్పణం వల్ల పరావర్తనానికి కిరణ చిత్రాలు:</u><br><u>వస్తు - ప్రతిబింబ స్థానండమిథ్యా,నిజ ప్రతిబింబాలు</u><br>**<u>(i) అనంత దూరంలో వస్తువు ఉంటే:</u>** తలక్రిందులైన, చాలా చిన్నదైన, నిజ ప్రతిబింబం నాభి వద్ద ఏర్పడును. | **<u>చర్చ:</u>** కుంబాకార దర్పణం ముందు వస్తువును ఉంచ వలసిన స్థానాల గురించి.<br>**<u>వివరణ:</u>** పుటాకార దర్పణానికి సంబంధించి కిరణ చిత్రాలు ఎలా గీయాలో వివరించును. |   |
| **<u>(ii) అనంత దూరంనకు వక్రతా కేంద్రానికి మధ్య వస్తువు ఉంటే:</u>**తలక్రిందులైన, చిన్నదైన, నిజప్రతిబింబం నాభి, వక్రతా కేంద్రం మధ్య ఏర్పడుతుంది. | |   |
| **<u>(iii) వక్రతా కేంద్రం వద్ద వస్తువు ఉంటే:</u>**<br>తలక్రిందులైన, సమాన పరిమాణం గల, నిజప్రతిబింబం వక్రతా కేంద్రం వద్దనే ఏర్పడుతుంది. | |   |
| **<u>(iv) నాభికి వక్రతా కేంద్రానికి మధ్య వస్తువు ఉంటే:</u>**<br>తలక్రిందులుగా ఉండే, పెద్దదైన, నిజ ప్రతిబింబం వక్రతాకేంద్రానికి ఆవల ఏర్పడుతుంది. | |   |
| **<u>(v) నాభి వద్ద వస్తువు ఉంటే:</u>**<br>తలక్రిందులైన, అతి పెద్దపరిమాణం గల, నిజప్రతిబింబం అనంత దూరంలో ఏర్పడుతుంది. | |   |
| **<u>(vi)</u>** <u>నాభి, దర్పణ కేంద్రం మధ్య</u> **<u>వస్తువు ఉంటే:</u>**<br>నిటారుదైన, పెద్దపరిమాణం గల, మిథ్యాప్రతిబింబం దర్పణం వెనుక భాగంలో ఏర్పడుతుంది. | |   |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com